క్లుప్తంగా

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ఖమ్మంరూరల్: భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గంలో సోమవారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారిణి రాజేశ్వరి తెలిపారు. ఆదివారం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, ఖమ్మంరూరల్, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో 137 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న వయోవృద్ధులు 83 మంది, దివ్యాంగులు 117 మొత్తం 200మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ వారి ఇళ్ల వద్దనే ఓటేసేందుకు ఈనెల 20 నుంచి 22 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. పోల్ టీంలు వారి ఇళ్ల వద్దకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయించడం జరుగుతుందని తెలిపారు. ఆ సమయంలో పోటీ చేసే అభ్యర్థులందరూ పోల్‌టీంలు ఓటర్ల ఇంటిని సందర్శించినప్పుడు పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చన్నారు. ఇదే విషయం పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ సమాచారం ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చర్యలు

కూసుమంచి: ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి సీఐ కంది జితేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో సమస్యాత్మక గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు, గొడవలు సృష్టించవద్దని సూచించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సై రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

శరవేగంగా పోల్ స్లిప్పుల పంపిణీ


స్లిప్పులు పంపిణీచేస్తున్న బీఎల్‌ఓ అప్పారావు

నేలకొండపల్లి: ఈ నెల 30న జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన పోల్ స్లిప్పుల పంపిణీ శరవేగంగా జరుగుతోంది. ఆదివారం మండల కేంద్రంలో బూత్ లెవల్ అధికారి అప్పారావు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. స్వయంగా ఓటర్‌కు మాత్రమే స్లిప్పును అందించాలని ఆదేశించడంతో బీఎల్‌ఓలు ఇంటింటా తిరిగి అందిస్తున్నారు. వీటితో పాటు, ఎన్నికల సంఘం అందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు స్లిప్పుల పంపిణీని స్వతంత్ర అభ్యర్థి పసుమర్తి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....పోల్ స్లిప్పులను సకాలంలో అందించాలని కోరారు. బీఎల్‌ఓలు స్వయంగా ఓటర్ల ను కలిసి అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు. యుద్ధప్రాతిపదికన స్లిప్పులను పంపిణీ చేయాలని కోరారు.

నేటి వరకే చాన్స్..

మొదటి విడత ఖర్చులు చూపని అభ్యర్థులు
- 16 మందికి నోటీసులు జారీ చేసిన వ్యయ పరిశీలకులు
- నేడు వివరాలు అందించాలని ఆదేశం

నేలకొండపల్లి: ప్రచార ఖర్చు లెక్కకు చిక్కకుండా పోటీలో నిలిచిన అభ్యర్థులు గిమ్మిక్కులు ప్రదర్శిస్తున్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల గరిష్ట వ్యయాన్ని ఎన్నికల సంఘానికి రూ.28 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచింది. నిబంధనల ప్రకారం నామినేషన్ వేసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ఖర్చు చేసిన ప్రతీ పైసా ను మూడు విడతల్లో ఈసీకి లెక్క చూపాలి. పాలేరు నియోజకవర్గంలో మొదటి విడత ఈ నెల 17న ఖర్చులు సమర్పించాల్సి ఉండగా కానీ పోటీ చేసిన వారిలో 16 మంది నేటి వరకు లెక్కచూపకుండా దాట వేశారు. ఈ మేరకు అధికారులు 16 మందికి నోటీసులు జారీ చేశారు.

నీడలా వ్యయపరిశీలన విభాగం..

నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు కలిపి మొత్తం 37 మంది బరిలో ఉన్నారు. వీరంతా ప్రచారం బీజీగా ఉన్నారు. అభ్యర్థులే తమ ఖర్చుల వివరాలను స్వయంగా ఎన్నికల సంఘానికి అందజేయాలి. అయినప్పటికీ వారు ఇచ్చే లెక్కలు సరిగ్గా ఉన్నాయో, లేదోనని వారి ప్రచారంలో ప్రతీ కదలిక, ఖర్చులపై ఎన్నికల వ్యయ పరిశీలన విభాగం గమనిస్తు ఉంటుంది. అభ్యర్థుల ప్రచారంపై నీడలా నిఘా వేస్తూ వ్యయాన్ని గణిస్తున్నారు. ప్రచారానికి సంబంధించిన ప్రకటనలు, వాహనాలు, ర్యాలీలు, రోడ్‌షోల వంటి వాటికి చేస్తున్న ఖర్చును ఫొటోలు, వీడియోల ఆధారంగా లెక్క కడుతున్నారు. వీరి అంచనా ప్రకారం ప్రధాన పార్టీల అభ్యర్థులు వ్యయాన్ని ఎక్కువ చేస్తున్నారనేది సమాచారం. అభ్యర్థి వారీగా ప్రత్యేక రిజిష్టర్‌లో రోజు వారీగా ఎన్నికల ఖర్చును నమోదు చేస్తున్నారు. ఇందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేక విభాగం పనిచేస్తుంది. ఇప్పటికీ వీరి వద్ద ఉన్న సమాచారం ప్రకారం ప్రచారం ముగిసే నాటికి ఒక్కో అభ్యర్థి ఖర్చులు ఎన్నికల సంఘం నిర్ణయించిన వ్యయ పరిమితి దాటే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. మొదటి విడత లెక్కలు చూపని వారికి నోటీసులు జారీ చేశారు. కాగా వీరికి మరో చివరి అవకాశంగా సోమవారం లోపు కార్యాలయానికి వచ్చి వివరాలు అందించాలని నోటీసులో పేర్కొన్నారు.

ప్రజలు గర్వపడేలా పని చేశా: పువ్వాడ


రఘునాథపాలెం: ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్


ఖమ్మంఅర్బన్: ప్రచారం చేస్తున్న వసంతలక్ష్మి

ఖమ్మంఅర్బన్: మంత్రిగా ఖమ్మంప్రజలు గర్వపడేలా పనిచేశానే తప్పా తల దించుకునేలా పని చేయలేదని బీఆర్‌ఎస్ ఖమ్మం అభ్యర్థి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరం రామచంద్రయ్య నగర్‌లో, త్రీ టౌన్ లోని కిరాణా జాగిర్ మర్చంట్ హాల్ జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడుతూ.. ఎవరిని నొప్పించక, అందరి ఆమోదంతో గడచిన పదేళ్లలో ఖమ్మం స్వరూపాన్ని పూర్తిగా మార్చగలిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. త్రీ టౌన్ ప్రాంతంలో అత్యంత దుర్గంధ భరితమైన గోళ్లపాడు ఛానల్‌ను సవాల్ గా తీసుకుని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఖమ్మం త్రీ టౌన్‌కు గుండెకాయ లాంటి మార్కెట్‌ను తాను ఉన్నంత వరకు ఎక్కడికి పోదని స్పష్టం చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కృష్ణ, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్నికృష్ణారావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకన్న, పారా నాగేశ్వరరావు, జీవిమాల్ అధినేత ఉమా, గాజుల మహేశ్వరరావు, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ గుంటుపల్లి భారతి రాణి, ఈశ్వరప్రగాఢ హరి బాబు, మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, రాయపుడి వెంకటరమణ, గార్లపాటి సంతోష్, కార్పొరేటర్ దొన్వాన్ సరస్వతి, పసుమర్తి రాం మోహన్, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, శ్రీనివాస్, సున్నా మాధవ రావు, సత్యనారాయణ, బిచ్చాల తిరుమల రావు, మేకల సుగుణ రావు, డోకుపర్తి సుబ్బారావు, రఘు, మందడపు సత్యనారాయణ, నల్లమోతు బాస్కర్ రావు, ప్రముఖ న్యాయవాది పోట్ల మాధవరావు, మోత్కూరు నర్సింహారావు, శివరామయ్య, ప్రవీణ్,అనిల్, వేములపల్లి నగేష్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం: రైతులు బాగుంటే ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఆపాలని ఎన్నికల అధికారులకు లేఖలు పెడుతున్నారని పువ్వాడ అజయ్‌కుమార్ ఆరోపించారు. మండలంలోని మంచుకొండ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ భుక్యా లక్ష్మణ్, వీరునాయక్, ఎంపీటీసీ మందడపు రాణి, నర్సింహారావు, సుధాకర్, శంకర్, సైదులు పాల్గొన్నారు.

పువ్వాడ సతీమణి ప్రచారం..

ఖమ్మంఅర్బన్: పువ్వాడ అజయ్ కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఆయన సతీమణి వసంత లక్ష్మి నగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కొల్లు పద్మ, మంగమ్మ, రామిశెట్టి పవిత్ర, చంద్రమ్మ, ఉపెంద్రమ్మ, శరణ్య, మోటే ముత్యాలు, భాస్కర్, విజయ్ ఉన్నారు.

సారు, కారును ఇంటికి పంపుదాం: పొంగులేటి


కూసుమంచి: మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి


నేలకొండపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న మాధురి

కూసుమంచి: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో ఒక్క కేసీఆర్ కుటుంబమే భోగాన్ని అనుభవిస్తుందని,ఈ సారి ఎన్నికల్లో ఈ సారును.. ఆయన కారును ఇంటికి పంపుదామని కాంగ్రెస్ పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో నిరంకుశత్వం, ప్రజాస్వామ్యం మధ్యనే పోటీ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని బీఆర్‌ఎస్ నాయకులు పదే పదే అంటున్నారని, అసలు పవర్ ప్రాజెక్టులు కట్టింది, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని చెప్పుకుంటున్నా పాలేరు ఎమ్మెల్యే చేసి అభివృద్ధి ఎక్కడా కనిపించటం లేదన్నారు. తనను గెలిపిస్తే పాలేరును అభివృద్ధి చేసి చూపెడతానన్నారు.టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, వైఎస్సార్ టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, భూక్యా నర్సింహా, మల్లేష్, మాజీ ఎంపీపీలు గోపాలరావు, ముత్తయ్య, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

పొంగులేటి సమక్షంలో చేరికలు

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరికి, ఇందిరమ్మ కాలనీకి చెందిన 150 కుటుంబాలు ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు హరినాధబాబు,కె. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలం లోని మోటాపురం బీఆర్ ఎస్ కు చెందిన ఎంపీటీసీ జర్పుల బాలాజీ ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు గుడిమళ్ల మధు, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, బీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీఎంహెచ్‌డీ మద్దతు

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో మద్దతు తెలిపింది. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు దుపెల్లి శ్రీను, పాలేరు ఇన్‌చార్జ్ బొడ్డు గురవయ్య, మండలాధ్యక్షుడు మాగి చిన్నాబ్బాయి, గురుస్వామి, బాబురావు, మహాలక్ష్మి, యశోద, యాకోబ్ పాల్గొన్నారు.

పొంగులేటి సతీమణి ప్రచారం..

నేలకొండపల్లి: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన సతీమణి మాధురి మండలంలోని రాజేశ్వరపురం లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, యర్రబోయిన నర్సయ్య, ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, నాగరాజు, పృధ్వీ పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..

రానున్న ఎన్నికల్లో ఓటు వేసి అవకాశం ఇవ్వాలని పలు పార్టీల అభ్యర్థులు, నాయకులు ప్రచారాల్లో సమావేశాలో ఓటర్లను వేడుకుంటున్నారు. ఈ మేరకు ఆదివారం పార్టీల నాయకులు ఆత్మీయ సమావేశాలు, రోడ్డు షోలు నిర్వహించారు.

ఖమ్మం వన్‌టౌన్: అధికార అహంకారంతో ఆర్యవైశ్యులను బెదిరిస్తున్న ఆరాచకవాదులను ఖమ్మం నుంచి తరిమికొట్టాలని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన పలు ఆత్మీయ సమ్మేళనాలు, రోడ్‌షోలలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఇందిర, బీజీ తిలక్, కొదుమూరి మధు, మానుకొండ రాధాకిషోర్, బోయినపల్లి లక్ష్మణ్‌గౌడ్, అశోక్, రాంమ్మూర్తినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం..

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ బలపరిచిన జనసేన అభ్యర్థి రామకృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో మాజీ ఎమ్మెల్సీ , తమిళనాడు రాష్ట్ర సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, తాజ్‌మాద్ భద్రం, అభ్యర్థి రామకృష్ణ కన్నా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ బలపర్చిన ఖమ్మం జనసేన అభ్యర్థి రామకృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , భూపలపల్లి జిల్లా ఇన్‌చార్జ్ సన్నె ఉదయ్‌ప్రతాప్ 37వ డివిజన్ కమాన్ బజార్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధికార ప్రతినిధి మార్తి వీరభద్రప్రసాద్, అల్లిక అంజయ్య, వెంకటనారాయణ, మందా సరస్వతి, వీరెల్లి రాజేష్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: ఇల్లెందు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధరావత్ రవీందర్‌నాయక్ గెలిపించాలని తనని గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలోని ఈ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు జర్పుల రామారావు, భూక్యా శ్రీను, పోలూరి రామారావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్‌బాబు, పగిడిపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: ఎస్ఎస్‌బీఎం పాలేరు నియోజకవర్గ అభ్యర్థి మంద సంజీవరావు గెలిపించాలని కోరుతూ జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ నగరంలో సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో బీసీ సెల్ టీఎస్ అధ్యక్షుడు వాసం సాంబయ్య , ఏపీ, టీఎస్ రాష్ట్రాల చైర్మన్ పుచ్చల రాంబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.రవికుమార్, మంద ప్రభాకర్ , రుబెన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మంరూరల్: సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకులు తుషార్ కాంత మహంతి అన్నారు. ఆదివారం మండలంలోని పొన్నేకల్ పరిధిలోగల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం, స్ట్రాంగ్‌రూమ్‌ను, ఈవీఎంలు భద్రపరిచే ర్యాక్‌లు పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్, ఏంజెట్ల టేబుళ్లు పరిశీలించారు. స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంల రవాణా, రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారుల ప్రవేశం, ఏజెంట్ల ప్రవేశాలను పరిశీలించారు. అనంతరం ఈవీఎంల భద్రత, ఈవీఎంల కదలికలు, సిబ్బంది, అభ్యర్థుల, అభ్యర్థుల ఏజెంట్ల దలికలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ రాజేశ్వరీ, తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు ఇస్తున్న తుషార్ కాంత మహంతి

భవిష్యత్ కమ్యూనిస్టులదే...


మాట్లాడుతున్న విజయరాఘవన్

ఖమ్మంరూరల్: భవిష్యత్ కమ్యూనిస్టులదేనని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు విజయరాఘవన్ అన్నారు. పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లిలో ఆదివారం జరిగిన రోడ్‌షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీజేపీకి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని తెలిపారు. ప్రజల గొంతుకను చట్టసభలో వినిపించేందుకు వీరభద్రాన్ని అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. కేరళలో 90శాతం మందికి భూమి, 97శాతం మందికి ఇళ్లు ఉన్నాయంటే ఎర్రజెండా వల్లేసాధ్యమైందని తెలిపారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ తెలంగాణ కమ్యూనిస్టుల కంచుకోట అని, అందుకే అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండేలా తనను గెలిపించాలని కోరారు. ఈసభలో సీపీఎం నాయకులు సాయిబాబా, బి.వెంకట్, బి.రమేష్, నంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం పాలేరు నియోకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, పాలేరు డివిజన్ ఇన్‌చార్జి బండి రమేష్, మండల ఇన్‌చార్జి బుగ్గవీటి సరళ, మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదిస్తే రుణం తీర్చుకుంటా..

- బీఆర్‌ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి


ప్రచార సభలో మాట్లాడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: పాలేరుతో ఎలాంటి సంబంధం లేని వారు తాము ఏదో చేస్తామని మాయమాటలు చెప్పి తమ పని చేసుకుపోవడానికి వస్తున్నారని వారిని ఈఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని, మరోసారి గెలిపించి ఆశీర్వదిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని బీఆర్‌ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహాపురం, మారతినగర్, శ్రీనగర్‌కాలనీల్లో జరిగిన ఎన్నిలక ప్రచార సభల్లో కందాళ మాట్లాడుతూ... రాజకీయాలకతీతంగా సాయం చేశానని, పాలేరు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని ఆతర్వాతే ఎవరైనా అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ఉన్నవన్నీ తూచా తప్పకుండా అమలుచేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి ఏదో ఒకరకంగా లబ్ధిచేకూరిందన్నారు. ఒకప్పుడు నియోజకవర్గంలో తాగు, సాగు నీటికి ఇబ్బంది పడేవారని ఇది చూసిన సీఎం కేసీఆర్ పాలేరుకు ఎక్కువ నిధులు కేటాయించి సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఆదుకున్నారన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ, సాదకబాధకాల్లో ఇన్నాళ్లు పాలుపంచుకున్నాని ఇకముందు కూడా తన సేవలు కొనసాగించేందుకు మరొక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఎన్నికల సమన్వయకర్త బాణోత్ చంద్రావతి, బీఆర్‌ఎస్ నాయకులు బెల్లం. వేణు, ఎంపీపీ బెల్లం. ఉమా, మైబెల్లి, ముత్యం. కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

కందాళ కుమార్తె ప్రచారం..

నేలకొండపల్లి: పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కుమార్తె దీపిక మండలంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆరెగూడెం, ఆచార్లగూడెం, చెరువుమాదారం , నేలకొండపల్లి, కొత్తకొత్తూరు పలు చర్చిలలో ప్రార్థనలు చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

ఖమ్మంరూరల్: మండలంలోని కామంచికల్, నాయుడుపేటకు చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌స్‌లో చేరారు. వారికి బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పల్లెగూడెం ,దానవాయిగూడెం, రెడ్డిపల్లి కైకొండాయిగూడెంల లో గల చర్చిలను సందర్శించి ప్రార్థనలు చేశారు. నాయకులు తొండల. సత్యనారాయణ, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు తరలిన నాయకులు

కామేపల్లి: ఆదివారం ఇల్లెందులో బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియనాయక్ ఆధ్వర్యాన చేపట్టిన మంత్రి కేటీఆర్ రోడ్ షో కార్యక్రమానికి మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీగా బయలుదేరి తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోత్ సునీత, అంతోటి అచ్చయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, భట్టు శంకర్, మోహన్‌రెడ్డి, చిదంబరరావు, వీరప్రతాప్, భాస్కర్‌నాయక్, కృష్ణారెడ్డి, మూడ్ కృష్ణ ప్రసాద్‌నాయక్, అజ్మీర రాజునాయక్ ఉన్నారు.

దళితులను వంచించిన బీఆర్‌ఎస్

ఖమ్మం మామిళ్లగూడెం: దళితుడిని సీఎం చేస్తానని మోసం చేసిన బీఆర్‌ఎస్‌ను ఓడించాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పేర్ల మధు అన్నారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మాజీ అధ్యక్షుడు తోటపల్లి మురళీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్లశ్యామ్, నాయకులు ఉన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	టైగర్–3
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	సప్త సాగరాలు దాటి
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	జిగర్‌తండా డబుల్ ఎక్స్
సుందర్	స్పార్క్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	36		10
బెండకాయ	36	పాలకూర	3
పచ్చిమిర్చి	46		20
కాకర	30	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	50	తోటకూర	3
దొండ	34		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	66		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	16		10
క్యాలీఫ్లవర్	25	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	

చిత్రలేఖనం పోటీలు..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో కార్తీక మాసోత్సవాల్లో బాగంగా ఆదివారం ఆశ్రమంలో పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సనాతన ధర్మం, ప్రస్తుత సైన్సు అంశాలపై 10–15 వయసున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని జి.వర్షిత, ద్వితీయ బహుమతి గోర్కి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని టి.చిన్మయి, తృతీయ బహుమతి న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి సాయి అక్షిత రెడ్డిలు కైవసం చేసుకున్నారు. ఆశ్రమం నిర్మాణ, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు లగడపాటి రామారావు విజేతలకు మెమంటోలను అందించారు.


గీసిన చిత్రాలు, జ్ఞాపికలతో విజేతలు

ఇందిరాగాంధీకి ఘన నివాళి

ఖమ్మంరూరల్: మండలంలోని సాయిగణేష్‌నగర్ లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి ఘనంగా జరిగింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి. ప్రసాద్‌రెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: మండలంలోని పాతలింగాల గ్రామంలో మండల కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి,గింజల నర్సింహారెడ్డి, మేకల మల్లిబాబయాదవ్, ఏపూరి మహేందర్, అప్పన పిచ్చయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, కిన్నెర నాగయ్య, కోడెం సులోచన, దమ్మలపాటి సత్యనారాయణ, లకావత్ సునీత, మాలోత్ సరిరాం నాయక్ పాల్గొన్నారు.


ఖమ్మంరూరల్: ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రసాద్‌రెడ్డి, నాయకులు


కామేపల్లి: స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు